ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

# అనంతపురం జిల్లా స్త్రీల జానపద గేయాలు - విశ్లేషణ

**డా. కొంకా మల్లికార్జున**

తెలుగు అతిధి ఆద్యాపకులు,

కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాయదుర్గం,

చరవాణి: 7306112307,

మెయిల్: malliactor@gmail.com

Article Received: 12/01/2026

Article Accepted: 25/02/2026

Published Online: 26/02/2026

DOI:10.53414/Sahithyatharangini.2026.3.1.174

**వ్యాస ఉద్దేశం:**

జానపదమే నా ప్రాణ పదము అంటూ ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి నిద్రపోయే వరకు నిరంతరం శ్రమిస్తూఆ శ్రమను మర్చిపోవడానికి పాటలు పాడుకుంటారు. స్రీలు సృష్టికి జీవనాడి, వారు లేని లోకం వెలుగు లేని చీకటి వంటింది. ఎల్లవేళలా స్రీలు తమ శ్రేయస్సు కంటే తమ కుటుంబం, పరిసరాల శ్రేయస్సును నిరంతరం కోరుకునేవారు స్రీలు అనడంలో అతిశయోక్తి లేదు. ఈ క్రమంలో తమ సందేశాన్ని సౌమ్యంగా ఎదుటి వారికి ఏమి చెప్పాలనుకుంటున్నారో ఆ విషయాన్ని మాటల రూపంలో, పాటల రూపంలో ఎదుటివారిని నొప్పించకుండా వారికి అందించడమే వీరి గొప్పతనం. నేటి ప్రపంచీకరణ నేపథ్యంలో ఇద్దరు వ్యక్తులు కలిసి మంచి మాటలు మాట్లాడుకోవడం గాని, సరదాగా సంభాషించుకోవడం గాని, పని వేళల్లో తమ శ్రమని మర్చిపోవడానికి పాటలు పాడుకోవడం వంటివి కనుమరుగై పోతున్న తరుణంలో ఇటువంటి ప్రాచీనా కాలం నుంచి మౌకికంగా వస్తున్న జానపద సాహిత్యాన్ని లిఖిత రూపంగా కూర్చి కాపాడుకొని భావితరాలకు అందివ్వడమే ఈ వ్యాస ప్రధాన ఉద్దేశం.

**ఉపోద్ఘాతం:**

అనంతపురం జిల్లా జానపద గేయాలకు, కళలకు పుట్టినిల్లు. కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఈ జిల్లా కరువు ప్రాంతంగా పేరు పొందినప్పటికీ జానపద సాహిత్యంలో మాత్రం సుసంపన్నమైనది. ఇక్కడ మట్టికి ఒక విలక్షణమైన గుణం ఉంది. ఈ ప్రాంతంలోని ప్రజల మాటలలో కఠినత్వంకనిపించినప్పటికీ మనసునిండా ప్రేమను నింపుకొని ఎదుటి వ్యక్తికి పంచేతత్వం వీరిలో ఎక్కువగా

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

ఉంటుంది ఈ జిల్లాలోని గేయాలు కేవలం వినోదం కోసం మాత్రమే పుట్టినవి కావు. ఇందులో ప్రజల కష్టం కన్నీళ్లు వారి విశ్వాసాలు మరియు వారి జీవన పోరాటానికి సంబంధించిన అంశాలు ప్రతిబింబిస్తాయి. ఈ వ్యాసంలో వివిధ రకాల జానపద గీతాలు వాటిలోని వస్తు వైవిధ్యాన్ని, వీటిలోని సామాజిక సాంస్కృతిక జీవన అంశాలను చూడవచ్చు.

నాడు ఉమ్మడి కుటుంబ జీవన నేపథ్యంలో స్త్రీకి అడుగడుగునా అంక్షలు ఉండేవి. ఆమె ఏ పని చేయాలన్నా మామగారి, భర్త, కుటుంబ సభ్యులనందరిని అనుమతి తీసుకొనేది. ఇటువంటి అంశాలను ఆధారంగా స్త్రీలు తాను ఎదుర్కొనే సంఘటనలపై పాటలు పాడుకోవడం చూడవచ్చు. ఈ పాటలు వినే వారికి చమత్కారంగా అనిపించవచ్చు కానీ ఇందులో స్త్రీలు పడే ఆవేదన, ఆమె నిరంతరం కుటుంబంలో, సమాజంలో ఎదుర్కొనే సమస్యలు స్పష్టంగా కనిపిస్తాయి.నాడు ఉమ్మడి కుటుంబ నేపథ్యంలో భార్యా, భర్తలు ఏకాంతంగా గడిపే క్షణాలు తక్కువగా ఉండేవి ఇటువంటి క్రమంలో స్త్రీలు ఏకాంతంగా గడిపి ఇంటికి రాగానే ఆదిగమనించిన మామగారు ఆమెని తాను అడగలేక తన భార్యతో కోడలు ఎక్కడి నుంచి వస్తుందో అడిగించడం జరుగుతుంది.అందుకు కోడలు మామగారికి ఉద్దేశాన్ని గమనించి సమాధానం ఇవ్వడం ఇక్కడ కనిపిస్తుంది.ఈ పాట అత్తాకోడళ్ల మధ్య జరిగే సరదా సంభాషణ వారి మధ్య ఉండే చమత్కారాన్ని, అమాయకత్వమును ప్రతిబింబిస్తుంది.

పల్లవి: కోడలా కోడలా కొడుకు పెళ్ళామా... కోడలా కోడలా
నువ్వు ఎటుపోయావే? కోడలా కోడలా - 2

చరణం 1: అత్తమ్మ చెప్పిన పనికే నేను పోతి... మామయ్యా మామయ్యా మామయ్యా మామయ్యా!
. కాకర చెట్టు మేకలు మేసె... మామయ్యా మామయ్యా! - 2

చరణం 2: కొప్పు నిండా పూలు ఏడవి కోడలా... కోడలా కోడలా కోడలా కోడలా!
. నీకు ఎవరు ముడిచారమ్మే కోడలా... కోడలా కోడలా -2

చరణం 3: ఎదురింటి మల్లె చెట్టు... మామయ్యా మామయ్యా మామయ్యా మామయ్యా!
. కొమ్మే తగిలి కొప్పు నిండె... మామయ్యా మామయ్యా – 2

చరణం 4: మొగమంతా కాట్లు ఏమి కోడలా... కోడలా కోడలా కోడలా కోడలా!
. నిన్ను ఎవరు గిచ్చారమ్మే కోడలా... కోడలా కోడలా -2

చరణం 5: ఎదురింటి రామచిలుక... మామయ్యా మామయ్యా మామయ్యా మామయ్యా!
. ముద్దే పెట్టి బుగ్గ గిచ్చె... మామయ్యా మామయ్యా – 2

జానపదులు పాడుకునే ఈ పాటలో అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రత్యేకతలను, ఒక ప్రేయసి తన పాడుకుంటారు. ఈ పాట పూర్తిగా అనంతపురం జిల్లా మాండలిక యాసలోనే సాగుతుంది.

పల్లవి : అనంతపురము పచ్చి బెల్లం కనగనపల్లె కాఫీ పొడి
పాగొండ పచ్చిపాలు కాఫీ చేసి పోసేటప్పుడు బాగున్నేమిరా!
ఓ పిల్లోడా మోజున్నేమిరా! పాతనంటవుగాని పిల్లోడా పానిచ్చేనురా! "అనంతపురము పచ్చి బెల్లం"
చరణం : ఎగవ తోటలో సన్నడ్ల బియ్యము దిగవ తోటలో ఢిల్లీ వగలు
అన్నం వండి పెట్టేటప్పుడు బాగున్నేమిరా! ఓ పిల్లోడా మోజున్నేమిరా!
పాత నంటవుగాని పిల్లోడా పానిచ్చేనురా! "అనంతపురము పచ్చి బెల్లం"
చరణం : చిన్నక్కలూరి చింతపండు పెద్దక్కలూరి పెసర బేడలు
సీగొండ చెలిమి నీళ్లు చారు కాసి పోసేటప్పుడు బాగున్నేమిరా!
ఓ పిల్లోడా మోజున్నేమిరా! పాత నంటవుగాని పిల్లోడా పానిచ్చేనురా! "అనంతపురము పచ్చి బెల్లం"

ఇక్కడ మనిషి తన అందాన్ని,కులం,చదువు లేదా సంపదను చూసుకుని గర్వపడకూడదని హెచ్చరిస్తూ,జీవితం నీటి బుడగ వంటిదని, ఎప్పటికైనా మట్టిలో కలవాల్సిందేననే జీవిత సత్యాన్ని వివరించారు.అంతేగాక మనిషిని ఒక "తుంటరి బొమ్మ"తో పోల్చారు. అంటే భగవంతుడి చేతిలో మనం కేవలం కీలుబొమ్మలం మాత్రమే. ఈ మానవ జన్మ చాలా అరుదైనదని ఒకసారి పోతే మళ్ళీ రాదు. కాబట్టి, ఉన్న ఈ కొద్ది కాలం అహంకారంతో ఎగిరి పడకుండా, జీవితం విలువ తెలుసుకోవాలని మానవాళికి గొప్ప సందేశాన్ని ఇచ్చారు. అంతేగాక కులం గురించి ప్రస్తావిస్తూ మనుషులు తాము పుట్టిన కులాన్ని చూసుకుని గొప్పలు చెప్పుకుంటారు. కానీ శరీరం అనేది ఒక "మట్టి కుండ" వంటిది. కుండ పగిలితే ఎలా మట్టిలో కలిసిపోతుందో, మనిషి చనిపోయాక ఏ కులమైనా సరే మట్టిలోనే కలవాలి. "గతి తెలియక ఈ జన్మకు మతి పోయేనో" అని అనడంలో అర్థం చివరకు ఏమవుతామో తెలియని ఈ జీవితం కోసం బుద్ధి లేకుండా గర్వపడటం, ఆశపడటం

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

కూడా వ్యర్థమని తెలిపారు. మరియు ఎంత గొప్ప చదువులు చదివినా తాను చక్రవర్తి అయినప్పటికీ మరణం అందరికి సమానమే. ఈ మరణ సమయంలో ఎవరూ మీ వెంట రారని ప్రాణం పోయాక స్మశానం వరకే వస్తారనే జీవిత సత్యాన్ని తెలిపారు.

పల్లవి: తుళ్ళి తుళ్ళి పడబోకే తుంటరి బొమ్మ
మళ్ళీ మళ్ళీ రాదింక మానవ జన్మ, మానవ జన్మ
తుళ్ళి తుళ్ళి పడబోకే తుంటరి బొమ్మ.
చరణం 1: గొప్ప కులము నాదంచు హెచ్చు తగ్గులుంటాయనచు - 2
గర్వపడకే నీవు సర్వము విడిపోకుము
మట్టి కుండ ఇది విడిచిపెట్టు సందేహం - 2
గతి తెలియక ఈ జన్మకు మతి పోయేనో - 2. "తుళ్ళి తుళ్ళి పడబోకే "
చరణం 2: ఎంత గొప్ప చదువులున్నా చక్రవర్తి తానైయున్నా - 2.
సావు తప్పదో రన్న పరమహంసకైనా
నీ ఎందరి బంధువులున్నా నీ వెంటరారు ఒకరైనా
అందరిలో మిగిలేది జాంబవంతుడే. "తుళ్ళి తుళ్ళి పడబోకే "

ఈ పాటను అర్థం చేసుకుంటే వింతగా అనిపిస్తుంది. ఉదాహరణకు పగలు చెక్క కొట్టి చీకటిలో ఎండబెట్టడం దీనివెనుక సాధారణ మనుషులకు అందనటువంటి అర్థం, నూతన తాత్విక చింతన స్ఫురిస్తుంది.ఇక్కడ మూడు వీండ్లు మరియు అయిదు బాండములు మనలోని మూడు ప్రధాన నాడులు (ఇడ, పింగళ, సుషుమ్న). అయిదు బాండములు అంటే పంచేంద్రియాలు. వీటిని అదుపులోకి తెచ్చుకుని సాధన చేయాలని దీని అర్థం. అంతేగాక పగలు పచ్చగర్ర కొట్టి రాత్రి వేళల్లో ఎండ బెట్టాలి అనడంలో పగలు అంటే జ్ఞానోదయం కలిగిన స్థితి. పచ్చగర్ర అంటే పచ్చిగా ఉన్న అహంకారం. జ్ఞానంతో ఆ అహంకారాన్ని నిర్మూలించి, ఏకాంతంలో (చీకటి) దాన్ని పక్వం చేయాలని స్ఫురిస్తాంది.వేరు లేని మరి ఆకు తేవాలి అనడంలో సంసార వృక్షానికి లేదా పరమాత్మకు సంకేతం. భూమి లేని చోట అంటే భౌతికమైన ఆధారాలు లేని శూన్య స్థితిలో ఆ జ్ఞానాన్ని విస్తరించాలనే భావన కలుగుతుంది.తొమ్మిది రంధ్రాలు గల ఈ శరీరాన్ని (నవద్వారాలు) అదుపు చేస్తూ, పదో ద్వారం (బ్రహ్మరంధ్రం) ద్వారా దైవత్వాన్ని చేరాలని కూడా సూచిస్తుంది.సచ్చిన బిడ్డను సంక బెట్టుకొని బతికిన బిడ్డకు మన్ను గొట్టవలే అనడంలో 'సచ్చిన బిడ్డ' అంటే అహంకారం లేని మనసు, 'బతికిన బిడ్డ' అంటే ప్రాపంచిక కోరికలు. కోరికలను వదిలేసి (మన్ను గొట్టి), నిర్మలమైన మనసును

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

దగ్గరకు చేర్చుకోవాలనే వైరాగ్య తత్వాన్ని మొదల మొదలైన అంశాలను తెలియజేస్తూ చివరగా సద్గురువు చూపిన మార్గంలో పయనిస్తూ, ఇంద్రియాలను జయించి, అహంకారాన్ని వదిలితేనే పరమాత్మను చేరుకోవడం సాధ్యమవుతుందనేదే అసలైన సారం.

**పల్లవి:** సద్గురు నీ పాదపూజలు చేయుట సాధ్యమంటోయి – సామాన్యమంటోయి
నిజ గురు నీ పాదపూజలు చేయుట సాధ్యమంటోయి – సామాన్యమంటోయి
**చరణం 1:** మూడు వీండ్ల వలె బిక్షమెత్తవలె అయిదు బాండములు వంట చేయవలె పగలు పగలు పచ్చగర్ర కొట్టడం:
**చరణం 2:** వేరు లేని మర్రకు దేవలే భూమి లేని తలమందు పరచవలె
తొమ్మిది మందికి పంచి పెట్టవలె పదో వానికి సగభాగమియ్యవలె
**చరణం 3:** సచ్చిన బిడ్డను సంక బెట్టుకొని బతికిన బిడ్డకు మన్ను గొట్టవలె
తల్లి లేని పిల్లను సాకవలె తండ్రి లేని వానికి ఇచ్చేయవలె
కులము తలము లేని వానితో కూడి తవాసం చేసి చూడవలె
**చరణం 4:** తూర్పు దేశాన తొంగి చూడవలె తుమ్మెదలైదు పట్టి తేవలె
పట్టి తెచ్చిన తుమ్మెదల ఆకు సాధన మాకు తినిపించవలె

ఈ ప్రపంచంలో బంధాలు, ఆస్తులు అన్నీ తాత్కాలికమైనవని (మాయ అని), వీటిని శాశ్వతంగా భావించి నమ్మేవాడు పామరుడని హెచ్చరిస్తున్నారు. అంతేగాక మాయలో చిక్కుకుని నిజమైన పరమార్థం తెలియక చేసే పనుల వల్ల మనిషి మళ్ళీ మళ్ళీ జన్మలెత్తుతూ కాలచక్రంలో తిరుగుతుంటాడు. ఆ చక్రం నుండి బయట పడాలిఅనే అంశం తెలియజేస్తుంది. నేటి సమాజంలో మనుషుల మధ్య 'నాది-నీది' అనే భేదాలు ఎక్కువగా ఉన్నాయని దానిని విడిచి పెట్టాలని అందరిలో వెలిగే ఆత్మ జ్యోతి ఒక్కటే అనే విషయాన్ని గుర్తించాలని సూచిస్తుంది. మనిషి బ్రతికి ఉన్నప్పుడే హోదాలు, పదవులు (రాజు, సేవకుడు). శరీరం మట్టిలో కలిసిన తర్వాత అందరూ సమానమే, ఏ భేదాలూ ఉండవని చివరికి అందరూ మట్టిలోనే కలిసి పోతారనే గొప్ప సందేశాన్ని అర్థం చేసుకోవచ్చు. ఈ భూమి మీదకుమనిషి ఒక కూలీలా వచ్చాడు. తన పని ముగియగానే తిరిగి తన అసలు ఊరికి (పరమాత్మ దగ్గరకు) వెళ్ళక తప్పదనే వాస్తవకితను తెలిపారు.

**పల్లవి:** అంతమాయేరా ఓ నరుడా! జగమంతా మాయేరా పామరుడా!- 2

**చరణం 1:** ఆ మాయలలో పడి మర్మము తెలియక కర్మలు చేసితివో...
ఆ కర్మలు చేసి కాలచక్రమున మళ్ళీ తిరగకురా... మళ్ళీ తిరగకురా! -2

"అంతమాయేరాఓనరుడా! **చరణం 2:** నాది నీది అనుచు నరుడా తేడాలెంచకు ఓరన్నా...
. అందరిలోనా వెలిగే జ్యోతి ఒకటే కనరన్నా... ఒకటే కనరన్నా! -2.
అంతమాయేరా ఓ నరుడా!
**చరణం 3:** రాజు రౌతు అనేటి భేదం బ్రతికి ఉండేవరకేరా...
. మట్టి మట్టి కలసిపోతే ఎట్టి భేదములు ఉండవులే... ఎట్టి భేదములు ఉండవులే! -2.
"అంతమాయేరా ఓ నరుడా!
**చరణం 4:** కూలి నాలి చేసుకొనుటకు ఊరికి వచ్చావో...
. కూలి నాలి అయిపోగానే వెళ్ళాలోరెన్నా... నీ ఊరికి నీవు వెళ్ళాలోరెన్నా! -2
"అంతమాయేరా ఓ నరుడా!"
**చరణం 5:** పొట్ట కొరకు నీవు కోటి జీవులను మోసము చేయకు ఓరన్నా... 2
. మోసము చేస్తే మళ్ళీ జన్మకు మోక్షము లేదన్నా... మోక్షము లేదన్నా! - 2.
"అంతమాయేరా ఓ నరుడా!"
**చరణం 6:** ధరణిలోన కైవరపురము అమరనారాయణ... 2
. . పరమ గురుని సద్గురు పాదము చక్కగ కనరన్నా... చక్కగ కనరన్నా! -2.
"అంతమాయేరా ఓ నరుడా!"

లంకలో బందీగా ఉన్న సీతమ్మను వెతుక్కుంటూ లంకకు వెళ్ళినప్పుడు వారిద్దరి మధ్య జరిగిన సంభాషణ ఈ పాటలో కనిపిస్తుంది. హనుమంతుడిని చూడగానే తన భర్త శ్రీరాముడు మరియు మరిది లక్ష్మణుడు ఎలా ఉన్నారని,వారు ఇంకా అడవిలోనే ఉన్నారా లేక అయోధ్యకు తిరిగి వెళ్ళిపోయారా అని ఆరాటంతో అడగడం కనిపిస్తుంది. అందుకు హనుమంతుడు సీతమ్మను ఓదారుస్తూ, అమ్మా మీరు లేనిదే రాముడు హాయిగా ఎలా ఉండగలడని మిమ్మల్ని విడిచినప్పటి నుండి రాముడు ఎంతో దుఃఖంతో మిమ్మల్ని తలుచుకుంటూ ఉన్నాడని

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

వివరించిన విషయం ఇక్కడ కనిపిస్తుంది. మరియు రావణుడు మాయా వేషంలో పర్ణశాలకు వచ్చి, సీతమ్మను అపహరించి పగను పెంచుకున్నాడనే విషయం ఈ పాటలో ప్రస్తావించబడింది. సీతమ్మ కేవలం రాముడి యోగక్షేమాలు గురించే కాకుండా, తన అత్తలైన కౌసల్య, సుమిత్ర, కైకేయి మరియు మరిదులైన భరత, శత్రుఘ్నుల క్షేమ సమాచారాన్ని కూడా అడిగి తెలుసు కోవడం కనిపిస్తుంది.ఈ పాటలో గ్రామీణ ప్రజలు రామాయణ గాథను ఎంతో ఆత్మీయంగా, జానపద బాణీలో అల్లుకుని పాడుకోవడాన్ని చూడవచ్చును.

**పల్లవి:** ఏమన్నాడు హనుమన్నా.. ఏమన్నాడు రామయ్య?...
. ఏమన్నాడు రామయ్య.. ఎట్లున్నాడు లక్ష్మయ్య?..-2. " ఏమన్నాడు హనుమన్నా"
**చరణం :** అడవిలో ఉన్నాడా.. అయోధ్య చేరాడా?
. అయోధ్య నగరమున.. హాయిగనే ఉన్నాడా?- 2. "ఏమన్నాడు హనుమన్నా"
**చరణం :** ఏమమ్మ సీతమ్మ.. అవేమి మాటలు? .
అచ్చోమాన నిన్ను విడిచి.. హాయిగ ఎట్లుండు? " ఏమన్నాడు హనుమన్నా"
**చరణం :** నిన్ను విడిచింది మొదలమ్మ.. కిన్నుడై తిరిగాడు
కిన్నుడై తిరిగాడు.. సన్నిధిలో నిలిచాడు " ఏమన్నాడు హనుమన్నా"
**చరణం :** పాపిష్టి రావణుడు.. పర్ణశాలికి వచ్చాడు
పర్ణశాలికి వచ్చాడు.. పగవునే తెచ్చాడు " ఏమన్నాడు హనుమన్నా"
**చరణం :** కౌసల్య సుమిత్ర.. కైకేమ చిన్నత్త కైకేమ
చిన్నత్త.. క్షేమముతో ఉన్నారా? " ఏమన్నాడు హనుమన్నా"
**చరణం 6:** భరత శత్రుఘ్నులు.. నా మరది లక్ష్మణుడు
అయోధ్య రాములు.. క్షేమముతో ఉన్నారా? " ఏమన్నాడు హనుమన్నా"

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

**సారాంశం:** ఈ తత్వం మనిషి తనలోని ఇంద్రియాలను, అహంకారాన్ని జయించి, సద్గురువు చూపిన మార్గంలో పయనిస్తేనే ఆ పరమపదాన్ని చేరుకోవడం సాధ్యమవుతుందని వివరిస్తుంది. ఈ పాటలో ఆడియో చివరలో పెద్దలు చర్చించుకున్నట్లుగా, ఇది మనసులోని భ్రమలను చంపి, సత్యమైన జ్ఞానాన్ని పొందమని

**పల్లవి:** నారాయణ వేద పారాయణ నిన్ను నమ్మిన వారికే నారాయణ
**చరణం 1:** బ్రహ్మర్షి కృప చేత బోధించి చూచితే భాగ్యమై వెలుగునే నారాయణ
. నారాయణ వేద పారాయణ నిన్ను నమ్మిన వారికే నారాయణ
**చరణం 2:** శంఖు సల్మదిలోన సవరించి చూచితే చక్రమై వెలుగునే నారాయణ
. నారాయణ వేద పారాయణ నిన్ను నమ్మిన వారికే నారాయణ
**చరణం 3:** కులము గోత్రము లేక కూడి సాధువులలోన కుండలై వెలుగునే నారాయణ
. నారాయణ వేద పారాయణ నిన్ను నమ్మిన వారికే నారాయణ
**చరణం 4:** ఇల్లల్లా ఈ వరము వివరించి చూచితే వింతగా వెలుగునే నారాయణ
. నారాయణ వేద పారాయణ నిన్ను నమ్మిన వారికే నారాయణ
**చరణం 5:** వేద స్వరూపము వేధించి చూచితే ఎదుటనే ఉన్నాడే నారాయణ
. నారాయణ వేద పారాయణ నిన్ను నమ్మిన వారికే నారాయణ

ఈ పాట భగవంతుడైన **నారాయణుడు** (విష్ణువు) సర్వవ్యాప్తంగా ఉంటారని మరియు జ్ఞానంతో చూస్తే ఆయనను ఎలా దర్శించుకోవచ్చో వివరిస్తుంది: నారాయణుడు వేదాలకు మూలమని, ఆయనను నమ్ముకున్న వారికి ఆయన ఎప్పుడూ అండగా ఉంటాడనే విషయాన్ని సూచిస్తుంది. బ్రహ్మర్షి అనుగ్రహంతో జ్ఞానాన్ని పొందితే, భగవంతుడు మనలోనే ఒక వెలుగులా కనిపిస్తాడని కుల మత భేదాలు లేకుండా, సాధువుల సాంగత్యంలో ఉన్నప్పుడు భగవంతుని తత్వంని అర్థం చేసుకోవచ్చనే విషయాన్ని తెలుసుకోవచ్చు అంతేగాకుండా వేదాల అంతరార్థాన్ని లోతుగా పరిశీలిస్తే, భగవంతుడు ఎక్కడో లేడని, మన కళ్ళ ముందే ఉన్నాడని ఈ సంకీర్తన బోధిస్తోంది.ఈగేయం ద్వారా భక్తి మార్గంలో జ్ఞానాన్ని మరియు పరమాత్మ దర్శనాన్ని ఎలా పొందాలో చాలా సరళంగా వివరిస్తుంది.

**ముగింపు:**.

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

అనంతపురం జిల్లాలోని ప్రజలు కరువు కాటకాలను తట్టుకొని తర తరాలుగా వస్తున్న మౌకిక గేయ సాహిత్యాన్ని ముందు తరాలకి అందిస్తున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో అచ్చమైన అనురాగాలు ఆప్యాయతలు తక్కువై జానపద గేయాలు తన ఉనికిని కోల్పోతున్నాయి. ఇటువంటి తరుణంలో మన పూర్వీకుల నుంచి అందిపుచ్చుకున్న ఈ సాహిత్యాన్ని భావితరాలకు అందించవలసిన బాధ్యత మనందరి పైన ఉంది. ఇందుకోసం స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం వారు, ప్రతి ఒక్కరూ ఈ గేయాలను డిస్టలైజ్ చేయడం ద్వారా ఈ జిల్లా కీర్తిని, జానపద గేయాల ప్రాముఖ్యతను ప్రపంచవ్యాప్తంగా విస్తరింప చేయవచ్చు

## ఉపయుక్త గ్రంథ సూచీ

*కోడలా కోడలా.* పాడినవారు తెలియదు, పూలకుంట గ్రామం.

*అనంతపూరము పచ్చి బెల్లం.* పాడినవారు తెలియదు, పూలకుంట గ్రామం.

*తుళ్లి తుళ్లి పడాబొకే.* రామాంజినమ్మ బృందము (వయస్సు 62), మన్నీల గ్రామం.

*సద్గురు నీ పాదపూజలు చేయుట.* రామాంజినమ్మ బృందము (వయస్సు 62), మన్నీల గ్రామం.

*అంతా మాయేరా ఓ నరుడా జగమంతా.* చంద్రమ్మ, నారాయణమ్మ బృందము, ముచ్చిరామి గ్రామం.

*ఏమన్నాడు హనుమన్న.* చంద్రమ్మ, నారాయణమ్మ బృందము, ముచ్చిరామి గ్రామం.

*నారాయణ వేద నారాయణ.* రామాంజినమ్మ బృందము (వయస్సు 62), మన్నీల గ్రామం.